# ముక్కంటీశ్వరుడి సేవలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

2లో..



నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 27 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

### అభయలింగేశ్వర స్వామిని సందర్శించిన

## ఎమ్మెల్యే సోమిరెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :**

మండలంలోని కాకుటూరు సమీపంలో గల అడవిలో ఉన్న శ్రీ అభయలింగేశ్వర స్వామి ఆలయాన్ని మహా శివరాత్రి సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. సోమిరెడ్డి స్వయంగా స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అడవిలో ఉన్న ఈ పవిత్ర ఆలయాన్ని వేలాదిగా భక్తులు సందర్శించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. భక్తుల నిస్వార్థ భక్తి, ఆలయ కమిటీ సేవా కార్యక్రమాలను అభినందించారు. మహాశివరాత్రి సందర్భంగా 20 వేల మందికి పైగా భక్తులకు అన్నదానం నిర్వహించడం గొప్ప విషయమని ప్రశంసించారు. భక్తులకు స్వహస్తాలతో అభిషేకం చేసే అవకాశం కల్పించడం ప్రత్యేకతగా నిలుస్తోందని తెలిపారు. అంతేకాక శ్రీ దుర్గాదేవి సమేత అభయలింగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించినట్లు సోమిరెడ్డి పేర్కొన్నారు.

### రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభతో..

# మహా శివరాత్రి వేడుకలు



- శ్రీశైలం, శ్రీకాళహస్తి, కోటప్పకొండలో రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో మహాశివరాత్రి
- అన్ని శైవ క్షేత్రాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ దర్శన ఏర్పాట్లు
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- నెల్లూరు మూలాపేట మూలస్తానేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :**

రాష్ట్రవ్యాప్తంగా మహా శివరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక శోభతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నెల్లూరు ములాపేటలోని శ్రీ మూలస్తానేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ



సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో ఉన్న దాదాపు 30 శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహా శివరాత్రి ఘనంగా నిర్వహిస్తూ ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శివరాత్రిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఆలయంలో కూడా సామాన్య భక్తులకి పెద్దపీట వేసి వారందరికీ కూడా పరమ శివుని దర్శనం ఆశీస్సులు కలిగే విధంగా అధికారులు, పాలకవర్గాలు దర్శన ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో ప్రతి ఆలయంలో భక్తి భావం పరవశించిపోతుంది. ఎక్కడ కూడా ఎటువంటి అవాంతరం ఘటనలు జరగకుండా జిల్లాస్థాయి అధికారి మొదలు.. అందరు అధికారులు స్వామి వారి సేవలో నిమగ్నమై ఉన్నారు. అదే క్రమంలో లక్షలాదిగా ఇవాళ జన సమూహం కాలి నడకన భక్తులు కొండలు ఎక్కి దైవ దర్శనం కోసం వస్తున్నారన్నారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ క్షేత్రాల్లో -మిగతా 2లో

### అభివృద్ధిని చూసి ఓర్వలేకే

## ఎమ్మెల్యే కాకర్లపై విమర్శలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :**



ఉదయగిరి నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేనివిధంగా అభివృద్ధి చేసి చూపిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై అవినీతి ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఉదయగిరి నియోజకవర్గం టీఎన్ టీయూసీ అధ్యక్షులు బొజ్జ శ్రీనివాసులు (గణ) హెచ్చరించారు. ఆయన బుధవారం ఉదయగిరిలో విలేకరులతో మాట్లాడుతూ.. అభివృద్ధి ధ్యేయంగా ఎక్కడ రాజకీయ భేషజాలకు పోకుండా అవినీతిని ప్రోత్సహించకుండా పనులు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల మీద ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. అవినీతి ఆరోపణలు నిరూపిస్తే, దేనికైనా సిద్ధమన్నారు. అంతేకానీ ఎక్కడో కూర్చుని అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.

### సర్వేపల్లిలో టీడీపీలోకి

## కొనసాగుతున్న చేరికలు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా బుధవారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గూడూరు నారాయణ ఆధ్వర్యంలో తోటపల్లి గూడూరు మండలం పేడూరు ఉప సర్పంచ్ సంగారు సుజన, శివయ్య, దినేష్, రాజేశ్వరమ్మతోపాటు 70 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వారందరికీ ఎమ్మెల్యే సోమిరెడ్డి పార్టీ కండువాలు -మిగతా 2లో

### మాజీ మంత్రి కాకానిని కలిసిన

## రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ నాయకులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి శివరాత్రి సందర్భంగా నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా రాజకీయాల గురించి కొద్దిసేపు చర్చించుకున్నారు. అనంతరం రాష్ట్రంలో జరగబోయే పరిణామాల గురించి ప్రస్తుత పార్టీల గురించి ప్రజల ఆలోచనల ఎలా ఉన్నాయి.. నియోజకవర్గ పరిస్థితులు ఎలా ఉన్నాయని వారు చర్చించుకున్నారు.

### స్వర్ణలింగేశ్వర స్వామి సన్నిధిలో

## శ్రీధర్ రెడ్డి దంపతులు



మహా శివరాత్రి పర్వదినాన గణేష్ ఘాట్ వద్ద ఉన్న శ్రీ స్వర్ణలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సుజిత దంపతులు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వివరాలు 02లో

# శివనామ సంకీర్తనలతో హెూరెత్తిన శివాలయాలు

**భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు - ఉపవాసాలు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్న భక్తులు**




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని పలు గ్రామాల శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివనామ సంకీర్తనలతో శివాలయాలు హెూరెత్తాయి. అలాగే శైవ క్షేత్రాలు భక్తులతో కిక్కిరిశాయి. ఉపవాసాలు, భక్తిశ్రద్ధలతో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని శివుని కృపకు పాత్రులయ్యారు. శివాలయాలు పూల అలంకరణల నడుమ భక్తులకు శోభాయమానంగా కనిపించాయి. విద్యుత్ దీపాల కాంతులతో శోభాయమానంగా ప్రజ్వరిల్లాయి. మండల పరిధిలోని కాలయ కాగొళ్ళు కాగులపాడు గ్రామంలో వెలసిన శివాలయంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు జరిగాయి. గ్రామస్తులే కాకుండా పలు ప్రాంతాల నుంచి దేవస్థానానికి విచ్చేసిన భక్తులు స్వామివారి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు అందుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో వల్లటూరు రవి నాయుడు, శెట్టిపల్లి విజయ్, దేవస్థానం గ్రామ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### ఒకరికి గాయాలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** గౌరవరం గిరిజన కాలనీ చెందిన యాదగిరి శీను వయసు (17) పొలాలలో పురుగు మందు కూలి బుధవారం పని చేసుకుని తన బైక్‌పై గౌరవం ఇంటికి వెళుతుండగా.. బోగోలు మండలం మంగమూరు గ్రామం నందమూరి క్రాస్ రోడ్ నుంచి మంగమూరు గ్రామానికి వెళుతున్న ఫిల్టర్ వాటర్ సప్లై చేసే అప్పి ట్రక్ ఆటోను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనకాల ఉన్న మరో యువకుడు యాదగిరి గణేష్‌కు గాయాలవడంతో అంబులెన్స్ ద్వారా కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న బిట్రగుంట ఎస్ఐ బోజ్యనాయక్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.

### స్వర్ణలింగేశ్వర స్వామి సన్నిధిలో

## శ్రీధర్ రెడ్డి దంపతులు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహా శివరాత్రి పర్వదినాన గణేష్ ఘాట్ వద్ద ఉన్న శ్రీ స్వర్ణలింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం ఉదయం వారి స్వహస్తాలతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సుజిత దంపతులు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఆ స్వర్ణలింగేశ్వర స్వామి కృప వలన అందరూ సంతోషంగా ఉండాలని భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. వారు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీకృష్ణస్వామి అవతారంలో భక్తులకు దర్శనం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీ ఏరియాలోని రామకృష్ణ నగర్‌లో వెలిసిన శ్రీ కళ్యాణ వెంక టేశ్వరస్వామి దేవస్థానం వద్ద బ్రహ్మోత్స వాల్లో భాగంగా చంద్రప్రభ వాహనంపై శ్రీకృష్ణ స్వామి అలంకారంతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గ్రామ పురవీధులలో ఊరేగించారు.

## శివయ్యను దర్శించుకున్న చైర్‌పర్సన్ సుప్రజ మురళి

### బుచ్చి ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు



బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెం ప్రజలకు చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళిశుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రి రోజున భక్తి శ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ చేసి శంకరుడి అనుగ్రహం పొందాలని కోరారు.పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### ముక్కంటీశ్వరుడి సేవలో

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మహా శివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆమెకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తీశ్వర బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మహిళా భక్తులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పసుపు, కుంకుమ, రవిక, గాజులు, పసుపు దారం అందచేసి దాతృత్వం చాటుకున్నారు. శుభాలు కలిగించే ఆ శంకరుడి అనుగ్రహంతో రాష్ట్రం పాడి పంటలతో సుభిక్షంగా వుండాలని ఆమె ఆకాంక్షించారు. సనాతన సాంప్రదాయాన్ని పాటిస్తూ ముక్కంటీశ్వరుడి సన్నిధిలో మహిళా భక్తులకు 'వాయనం' అందచేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఔదార్యం పట్ల మహిళా భక్తజనంతో పాటు ఆలయ పాలకవర్గం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌తో పాటు టీడీపీ నాయకులు అడపాల అనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


### రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభతో

## మహా శివరాత్రి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించి ప్రభుత్వ లాంఛనాలతో వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ప్రజలందరిపై ఆ పరమశివుని ఆశీస్సులు మెండుగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మహాదేవుడిని ప్రార్థించినట్లు మంత్రి చెప్పారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు



(మొదటి పేజీ తరువాయి)

వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో సోమిరెడ్డికి 450 ఓట్ల మెజార్టీ ఇచ్చిన పేడూరు పంచాయతీలో ఈ కుటుంబాలు చేరడంతో టీడీపీ మరింత బలోపేతమైంది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తూ సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసుకుంటున్నామన్నారు. నిన్న చెముడుగుంట సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు కీలక నాయకులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. నేడు పేడూరు ఉప సర్పంచ్‌తో కలిసి 70 కుటుంబాలు చేరి వైసీపీని ఖాళీ చేశాయన్నారు. తనకు సొంతూరుతో సమానమైన పేడూరు అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీది ప్రత్యేక ముద్ర ఉందన్నారు. గతంలోనే పేడూరు - చింతోపుల మధ్య తారు రోడ్డు నిర్మించామన్నారు. ఈ రోడ్డుతో రైతుల రాకపోకలకు మార్గం సుగమం కావడంతో పాటు భూముల విలువ భారీగా పెరిగిందన్నారు. కృష్ణారెడ్డిపాళెం నుంచి మాచర్లవారిపాలెంకి గతంలోనే రోడ్డు మంజూరు చేయగా వైసీపీ ప్రభుత్వంలో పక్కన పెట్టేశారు. ఆ రోడ్డు పనులను కూడా చేపడతామన్నారు. పేడూరు పంచాయతీ పరిధిలో రూ.35 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పాటు తాగునీటి పథకాల పనులు చేస్తున్నామన్నారు. వరిపొలాల్లో చేపట్టిన బీపీసీఎల్ పైపులైను పనులతో పంట ధ్వంసం అవుతుండటంపై అభ్యంతరం తెలిపి పేడూరు రైతులకు అండగా నిలిచామన్నారు. ప్రస్తుతం పైపులైను పనులను ఆపడంతోపాటు బాధిత రైతులకు తమిళనాడులో పరిహారం ఇచ్చిన తరహాలోనే ఇక్కడ కూడా ఇవ్వాలని కోరామని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు.

# ఆత్మకూరు శివాలయంలో కోలాహలంగా శివరాత్రి వేడుకలు







- కన్నువిందుగా కళ్యాణోత్సవం
- ఉభయకర్తలుగా బొమ్మిరెడ్డికుటుంబం
- భారీగా అన్నదానం
- పోటెత్తినభక్తజనం
- ఓంకారనాధంతో మార్మోగిన ఆలయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని చెరువుసమీపంలో అత్యంత ప్రాధాన్యత, స్థల మహత్మ్యం, విశిష్టత కలిగిన శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయం (శివాలయం)లో బుధవారం మహాశివరాత్రి వేడుకలు అత్యం ఘనంగా, భక్తి శ్రద్ధలతో, మార్మోగిన ఓంకారనాధంతో అత్యంత కోలాహలంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, రాష్ట్ర అర్చక, పురోహితసంఘ అధ్యక్షులు, బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ (శివయ్యస్వామి) ఆధ్వర్యంలో ప్రాతకాలం నుండే స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, విశేషాలంకరణలు, నిర్వహించగా ఉదయం నుండే భక్తుల తాకిడి పెరిగి ఆలయం ఆవరణ కిటకిటలాడింది. భక్తమండలి ఆధ్వర్యంలో క్యూలైన్లు ఏర్పాటు చేయగా ఓంకారనాధంతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు వేలాదిగా పాల్గొని స్వామి, అమ్మవార్లను సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉదయం 10గంటల సమయంలో దివంగత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బొమ్మిరెడ్డి సుందర రామిరెడ్డి ఇంటివద్ద నుండి ఆ కుటుంబసభ్యులు భాజాభజంత్రీలు, బాణాసంచాలతో ఉభయాన్ని ఆలయానికి తీసుకొచ్చారు. బొమ్మిరెడ్డి కుటుంబీకులు, అమెరికాలో ఉంటున్న డాక్టర్ దేవిరెడ్డి కార్తికేయరెడ్డి -మైథిలి దంపతులచే నిర్మించిన కళ్యాణ మండపంలో ప్రధాన అర్చకులు మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో అర్చకులు మేళ్ళచెరువు సంతోష్ కుమార్ శర్మ తదితరుల వేదమంత్రాలతో సాంప్రదాయ తరహాలో స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా డాక్టర్ కార్తికేయరెడ్డి-మైథిలి దంపతులు వ్యవహరించగా బొమ్మిరెడ్డి కుటుంబానికి చెందిన మాజీ జెడ్పిచైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి-కవితమ్మ దంపతులు, బిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ షకీలా, బొమ్మిరెడ్డి అరవిందమ్మలు పాల్గొనగా పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి-రాధిక దంపతులు, పులిమి శైలజారెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, చంద్రా వెంకట సుబ్బానాయుడు డాక్టర్ దీప్తిమేకపాటి, శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు. శివకుమార్‌శర్మ, సంతోష్ కుమార్ శర్మలు అత్యంత ఘనంగా కళ్యాణోత్సవం నిర్వహించగా భక్తులు ఎగబడి మరీ స్వామిఅమ్మవార్ల తలంబ్రాలు పొందారు. ఉదయం 11నుండే పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వేలాదిమంది అన్నప్రసాదం స్వీకరించారు. బుధవారం తెల్లవారుఝామున 3గంటలకు శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశిరుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 5గంటలకు అమ్మవారికి చందనాలంకార కార్యక్రమాన్ని ఉభయకర్తలు తాళ్ళూరు చంద్రశేఖర్- పుష్పలత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 7గంటలకు పార్థివలింగ రుద్రాక్షలింగాభిషేకం నిర్వహించగా ఉభయకర్తలుగా పుచ్చలపల్లి రీవీంద్రారెడ్డి-రాధిక దంపతులు వ్యవహరించారు. 11గంటలకు స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహించగా ఉభయకర్తలుగా డాక్టర్ దేవిరెడ్డి కార్తికేయరెడ్డి-మైథిలి (అమెరికా)లు వ్యవహరించారు. రాత్రి 8గంటలకు శ్రీ అన్నపూర్ణాసమేత శ్రీవిశ్వేశ్వరస్వామివార్లకు అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహించగా ఉభయకర్తలుగా పి.జవహర్‌లాల్-రమణమ్మ దంపతులు వ్యవహరించారు. రాత్రి 10గంటలకు శ్రీఅన్నపూర్ధాన సమేత విశ్వేశ్వరస్వామిల అన్నాభిషేకకార్యక్రమం నిర్వహించగా ఉభయకర్తలుగా కుక్కపల్లి శ్రీనివాసులునాయుడు -కిరణ్మయి దంపతులు వ్యవహరించారు. రాత్రి 11గంటలకు లింగోద్భవకాలంలో శ్రీస్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశిరుద్రాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, ట్రాఫిక్ స్థంభించకుండేలా స్థానిక డీఎస్పీ కె.వేణుగోపాల్ పర్యవేక్షణలో సీఐ జి.గంగాధరరావు ఆధ్వర్యంలో ఎస్ఐలు షేక్ జిలాని, ఎస్.సాయిప్రసాద్, కాసా శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది పర్యవేక్షించారు. అర్చకులు వాకాణి కృష్ణమాచార్యులు అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తమండలి సభ్యులు పులిమి శైలజారెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, శ్రీనివాసులురెడ్డి, టి.రమేష్, మలినేని కొండయ్య, ఈగా భాస్కరరెడ్డి, వాసిపల్లి లక్ష్మిరెడ్డి, ఎంవీ శేషగిరిరావు తదితరులంతా భక్తులకు సేవలందించారు. భక్తులు అత్యధికంగా పాల్గొన్నారు.



### ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థల నిర్వహణలో

# ఎటువంటి అవకతవకలు లేవు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో దినపత్రికలలో వచ్చిన వార్తలపై రాష్ట్ర ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ ఇ.ప్రభుదాస్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 307 ప్రైవేట్ నర్సింగ్ స్కూల్స్, 242 నర్సింగ్ కళాశాలలు ప్రైవేట్ యాజమాన్యాల ఆధ్వర్యంలో నడుస్తున్నాయని, పై విద్యా సంస్థలన్ని ప్రభుత్వ అనుమతితోనే నడుస్తున్నాయన్నారు. ఫిబ్రవరి 3వ తేది నుండి 19వ తేది వరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఏపీ వారి ఆదేశానుసారం అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన అనుమతులు తనిఖీ చేశారు. కొన్ని విషయాలలో సొసైటీ రెన్యు వల్స్ లేనివి, కొన్ని క్లినికల్ పర్మిషన్స్ లీజ్ అగ్రిమెంట్స్, కొన్ని సంస్థలు అడ్రస్ మార్పు వంటివి మాత్రమే గుర్తించారు. అంతేగాని ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా ఎటువంటి విద్యాసంస్థలను నిర్వహించడం లేదన్నారు. దీనికి సంబంధించి తగిన కారణాలు తెలియజేస్తూ 2 లేక 3 సంవత్సరాల కాల వ్యవధి కావాలని అసోసియేషన్ తరపున ప్రభుత్వాన్ని అభ్యర్ధించారు. తప్పుడు పత్రాలు చూపించి హాస్పిటల్ లీజు అనుమతి తీసుకున్న విశాఖపట్నం జిల్లాకు సంబంధించి రెండు విద్యాసంస్థలపై ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకొని ఆ కళాశాలలకు ప్రవేశాలు నిలిపివేశారన్నారు. అంతేకాని ఏ అధికారులకు ముడుపులు సమర్పించలేదని అటువంటివి చేయబోమని కూడా వారు తెలియజేస్తున్నామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం రాష్ట్రం నుండి సుమారు 30వేల మంది నర్సులుగా ఉత్తీర్ణులై స్వయం సంపాదనతో వారు జీవిస్తున్నారు. ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థల వలన సుమారు 20వేల మందికి ప్రత్యక్షంగా, 10వేల మందికి పరోక్షంగా ఉద్యోగం కల్పించామన్నారు. 2019-20 కోవిడ్ సమయంలో నర్సింగ్ విద్యాసంస్థల యాజమాన్యాలు వారి విద్యార్థులతో కలిసి ఎన్నో లక్షల మందికి సేవ చేసి, వేల ప్రాణాలు కాపాడినారు. కాని ప్రభుత్వం నుండి ఎటువంటి గుర్తింపు లేకపోగా ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ విద్య, వృత్తికి అధికారుల వద్ద నుండి తగిన గుర్తింపు ఇవ్వడం లేదు. ప్రస్తుతం ప్రైవేట్ నర్సింగ్ విద్యాసంస్థల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. 2019-20 నుంచి హాస్టల్లో వున్న విద్యార్థులకు ఇవ్వవలసిన బకాయిలు గత ఐదు సంవత్సరాల నుండి చెల్లించలేదు. 2024-25 విద్యా సంవత్సరంకు స్పెషల్ ఫీజులు తీశేశారు. జీఎన్ఎం కోర్సుకి సంవత్సరానికి రూ.16వేలు, బిఎస్సీ నర్శింగ్ కోర్సుకి రూ.18వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఏ రాష్ట్రంలో లేని తక్కువ ఫీజులు మన రాష్ట్రంలోనే నిర్ణయిం చారు. కాబట్టి ప్రభుత్వం వారు వెంటనే స్పందించి నర్శింగ్ విద్యాసంస్థలకి రావలసిన బకాయిలు చెల్లించి, సరిపడిన ట్యూషన్ ఫీజు నిర్ణయించి నర్శింగ్ విద్యాసంస్థలకి తగిన గుర్తింపునిచ్చి, రాష్ట్రంలో నర్సింగ్ విద్యను మంచి ఉన్నత ప్రమానాలతో నిలబెట్టి, తగిన న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


### శిక్షణ అంశాలను శ్రద్ధతో అమలు చేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం రూపొందించిన సరికొత్త జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమంలోని అంశాలను అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రద్ధతో అమలు చేయాలని ఆత్మకూరు ఎంఈఓ ఎం.జ్యోతి కోరారు. ఆత్మకూరులోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు 6రోజుల పాటు జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం ముగింపుసమావేశం మంగళవారం జరుగగా జ్యోతి పాల్గొని ప్రసంగించారు. ఈ శిక్షణ అంశాలతో అంగన్‌వాడీకేంద్రాల్లో చిన్నారుల్లోని నైపుణ్యాలను వెలికితీసేలా తర్ఫీదు ఇవ్వాలని ఆమె సూచించారు. చిన్నారుల్లో అభివృద్ధులపట్ల అవగాహన పెంపొందించి 15 నైపుణ్యాల ద్వారా విద్యాస్థాయిని పెంచాలని, పాఠశాలల్లో విద్యార్థుల నమోదుశాతాన్ని పెంచాలని ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ చలపతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రత్నమ్మ, కేశవ నారాయణమ్మ, నాగేశ్వరమ్మ, డిఆర్‌పిలు అనిల్‌కుమార్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రసూల్, కెఆర్‌పి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణం

- శివనామ స్మరణతో మారుమోగిన జొన్నవాడ దేవస్థానం





**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలో వెలసియున్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం శ్రీవార్ల దర్శనం ప్రారంభమైంది. శ్రీ అమ్మవారికి శ్రీ చక్ర నవావరణ పూజ, శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీవార్ల కళ్యాణోత్సవం కామనీయంగా కనుల విందుగా వైభవ సమేతంగా జరిగింది. అలాగే రాత్రివెండి రథోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరుకు చెందిన క్రీ.శే. రావి నాగ బ్రహ్మేశ్వరరావు ఆయన ధర్మపత్ని ఝాన్సీలు వ్యవహరించారు. అనంతరం అమ్మవారికి పూల కాపు అలంకరణ, లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకము, వెండి నంది సేవ గ్రామోత్సవ కార్యక్రమాలు, నాట్యం, వైద్య శిబిరం తదితర కార్యక్రమాలను దేవస్థానం వారు నిర్వహించారు. కార్యక్రమాల పర్యవేక్షణదేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి అరవ భూమి శ్రీనివాసులు రెడ్డి వ్యవహరించారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు





**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం మండలంలోని పలు శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. దుత్తలూరు సంజీవ శిఖరంపై వెలసి ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో వేదపండితులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం వేదికపై స్వామి వార్లను ప్రతిష్టించి శాస్త్రోక్తంగా కల్యాణోత్సవ ఘట్టాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు వేలాది మంది భక్తులు తరలివచ్చి కనులారా తిలకించి పునీతలయ్యారు. ఉదయగిరి, కావలి ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్ దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డిలు స్వామివారి పూజల్లో పాల్గొన్నారు. పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు రామలింగేశ్వరస్వామి క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. స్వామివారిని దర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నియోజకవర్గంలో శైవక్షేత్రాలను పర్యాటక ప్రాంతాలకు తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, శ్రీరామలింగేశ్వరాస్వామి ఆలయాన్ని సైతం పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా అన్నదానంతోపాటు రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఏలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ సేలపూడి వెంకటరత్నం, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఉదయగిరిలో ఉదయగిరి మండలంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని శ్రీపార్వతీ పరమేశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. అర్చకులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించి పట్టణ పురవీధుల్లో గ్రామోత్సవం చేపట్టారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక హూజలు నిర్వహించారు. అర్చకులు ఆయన్ను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే మండలంలోని గండిపాళెం, లింగాలదొనక్షేత్రం, యర్రబల్లిగడ్డ, గుడినరవ, అప్పసముద్రం, ఆర్ల పడియ, జి.ఆయ్యవారిపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాలకు భక్తులు చేరుక దీని ప్రత్యేక హజలు నిర్వహించి కాయాకర్పూరం అందజేని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అన్నదానంతోపాటు పలు సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేశారు.

# శివనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలలో ఉన్న శివాలయాల్లో బుధవారం శివనామ స్మరణ మారుమోగింది. ముఖ్యంగా మండలంలోని రామతీర్థంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కామాక్షి తాయి సమేత శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత సమీపాన ఉన్న సముద్ర తీరంలో స్నానాలు ఆచరించిన భక్తులు అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తులకు అన్నదానం :** టీడీపీ మత్స్యకార నాయకుడు ఆవులవాసు ఆధ్వర్యంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీటి వసతిని కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సురేష్ గోపి హరి దేవా పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు : ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో పాత ఊర్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం శివాలయంకి వచ్చిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి అర్చకులు శశి ఆలయ ధర్మకర్తలు ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం శివాలయంలో వాసవి సెవెన్ సేవా సంస్థ ప్రచురించిన శివ స్తోత్రం పుస్తకాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజకుమార్ చౌదరి కండ్లకుంట మధుబాబు నాయుడు, బుర్ర శ్రీధర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, 7 లైన్స్ సభ్యులు నాగరాజు, మనోహర్, టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఏమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** శివరాత్రి సందర్భంగా బుధవారం కావలి పట్టణంలోని శ్రీ దుర్గా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారిని కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. మొదటిగా కావలి నియోజకవర్గ ప్రజలకు శివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కావలి పట్టణ ప్రజలు సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని అలాగే రైతులకు అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని రైతులు దేశానికి వెన్నుముకని వారిని అమ్మవారు సుభిక్షంగా సమృద్ధిగా వారికి కటాక్షం అనుగ్రహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## తలుపూరులో.. మహాశివరాత్రి వేడుకలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం తుమ్మల తలుపూరులోని శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమంలో ఆయన ప్రియశిష్యుడు శ్రీ అవధూత నారాయణ దాసు స్వామి నేత్రత్వంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం శివపర్వాతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలను వితరణ చేశారు. రాత్రి తలుపూరులో శివపర్వాతుల ఉత్చావ మూర్తులతో గ్రామోత్సవం చేపట్టి రాత్రి జాగరణ కొలహాలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ఆనందయ్య, దువ్వూరు రాధాకృష్ణ రెడ్డి, నాయుడు, మురళీకృష్ణ రాజు, లక్ష్మణ్ రాజు, బుజ్జి నాయుడు, రాజయ్య తదీతరా ఆశ్రమ భక్తులు పాల్గొన్నారు.

## కూనం వెంకట్రామిరెడ్డికి పరామర్శ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం గౌరవరం వైఎస్ఆర్సిపి నాయకులు కూనం వెంకట్రామిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకుని పుల్లారెడ్డి నగర్‌లోని తన నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గృహానికి వెళ్లి విశ్రాంతి తీసుకుంటున్న పూనం వెంకటరమణారెడ్డిని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## దేవాలయాలలో మార్మోగిన శివనామస్మరణలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** మండలంలోని శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం నందు శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో శివునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోనే సంగం బ్యారేజ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెంది పడి ఉన్నాడు. మృతదేహం నీటిలో తేలియాడుతుండటంతో స్థానికులు గుర్తించి పొదలకూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంగం బ్యారేజ్ వద్దకు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎండీ హనీఫ్ తెలిపారు.


# బ్రహ్మేశ్వరాలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**మహా శివునికి ప్రత్యేక పూజలు**
**నిర్వహించిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి**



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని హరినాధపురంలో వేంచేసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక సుబ్రహ్మణ్యేశ్వర పార్వతీ సమేత బ్రహ్మేశ్వరాలయంలో షష్టమ వార్షిక మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం స్వామివారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీప కాంతులతో వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఉషాకిరణ్ దంపతులు, కుమారుడు వేమిరెడ్డి వెంకట సుమంత్ లు దేవదేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ.. బ్రహ్మేశ్వరాలయంలో ప్రతి ఏడాది మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 23న మహాగణపతి పుణ్యవచనం గోపూజ పంచగవ్యప్రాసనం అంకురార్పణ తదితర కార్యక్రమాలతో మహాశివరాత్రి ఉత్సవాలను ప్రారంభించడం జరిగిందన్నారు. బుధవారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఆలయంలో స్వామివారికి ప్రాతఃకాల విశేష అభిషేకాలు లింగోద్భావకాలభిషేకాలు నగర ఉత్సవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. గురువారం స్వామివారికి లక్ష బిల్లువార్చనతోపాటు కల్యాణోత్సవం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఈ కార్యక్రమాలను భక్తులు వేలాదిగా విచ్చేసి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# మర్రిపాడులో మార్మోగిన శివనామ స్మరణం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో బుధవారం శివరాత్రి సందర్భంగా ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో భక్తుల సందడితో శివనామస్మరణం మారుమోగింది. మండల పరిధిలోని నందవరం, అల్లంపాడు, డీసీపల్లి, చాబోలు తదితర గ్రామాల్లోని శివాలయాల్లో వేద పండితులచే ప్రత్యేక పూజలు చేశారు. నంద వరం శివాలయంలో జరిగిన శివపార్వతుల కళ్యాణం అందరిని ఆకర్షించింది. ఆయా శివాలయాల వద్దకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కార్యనిర్వాహకులు ఆయా గ్రామాల గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా మండలంలోని పలు గ్రామాల నుంచి సమీపం లోని ఆత్మకూరు, సంగం, బద్వేలు తదితర ప్రాంతాల శివాలయాలకు తరలి వెళ్లారు. దీంతో పాటుగా మరి కొంతమంది శివ భక్తులు సిద్దేశ్వరం భైరవకోన శ్రీశైలం తదితర ప్రాంతాల పుణ్యక్షేత్రాలకు కూడా తరలి వెళ్లడం జరిగింది. నందవరం లో జరిగిన శివాలయ ఉత్సవాల్లో మర్రిపాడు మండలంలోని భీమవరం సొసైటీ మాజీ ప్రెసిడెంట్ ఎర్రమల చిన్నారెడ్డి తన భక్తిని చాటుకుంటూ ముందుండి కార్యక్రమాలను నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులచే శివపార్వతుల కళ్యాణం కూడా జరిగింది.

## కమనీయంగా కళ్యాణ మహోత్సవం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి గ్రామ ఆరాధ్య దైవం అయినటువంటి కామాక్షి తాయి కైలాస నాదేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం బుధవారం స్థానిక ఆలయం నందు అంగ రంగ వైభవంగా కమనీయంగా జరిగింది. విశేష పుష్పలంకరణతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తపల్లి మధుసూదన్ శాస్త్రి, కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా చేశారు. కళ్యాణం నిర్వహణ కర్తలు భక్తి శ్రద్ధలతో కళ్యాణాన్ని జరిపించారు. శివ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణం తిలకించారు. బాణాసంచా పేలుళ్లు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల మధ్య స్వామి వారి కళ్యాణం జరిగింది. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కొత్తపల్లి వెంకట సాయి వెంకట సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి సురేష్, కొత్తపల్లి మురళీకృష్ణ, కొత్తపల్లి మహేష్ కుమార్ కుటుంబ సభ్యులు కళ్యాణం తిలకించారు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు గ్రామోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవిరెడ్డి శారద వర్ధంతికి హాజరైన ఎమ్మెల్యే కావ్య



**అల్లూరు, మేజర్‌న్యూస్ :** అల్లూరు మండలం నార్త్ మోపూర్ దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్ ఆవరణంలో దేవిరెడ్డి శారద 8వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ట్రస్టు సభ్యులు విద్యార్థులు. దేవిరెడ్డి శారద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ట్రస్ట్ సభ్యులతో కలిసి ట్రస్ట్ ప్రాంగణాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మదేవి శివాలయంలో అన్నదానం

▸ **ఉభయ కర్తలగా మెట్టా కుటుంబ సభ్యులు**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి గ్రామంలోని కామాక్షి తాయిస మేత కైలాస నాదేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు మధ్యాహ్న అన్నదాన కార్యక్రమం జరిగింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా కీర్తిశేషులు మాజీ ఎంపీపీ మెట్ట చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాప కార్థంగా ఆయన కుమారుడు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి అన్న సంతర్పణ కార్య క్రమాన్ని భక్తులకు చేశారు. వెయ్యి మందికి పైగా భక్తులు అన్నదానం స్వీక రించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామస్తులు సహ కారంతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలియజేశారు. శివుని సన్నిధిలో సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అదే విధంగా కుటుంబ సభ్యులతో ఆయన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, మైనార్టీ నాయకులు బషీర్, మస్తాన్, జమీల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కైలాసనాథ.. ఈశ్వర అంటూ భక్తుల ప్రత్యేక పూజలు

**శివనామస్మరణతో మరుమోగిన శివాలయాలు**

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని శైవ క్షేత్రాలు భక్తుల కోలాహాలు నడుమ, వేద పండితుల మంత్ర చరణాలతో మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. మండలంలోని బ్రాహ్మణక్రాక శివాలయం, జలదంకిలోని జానకి రామలింగేశ్వర స్వామి ఆలయం, చిన్న క్రాకలోని సి.పార్వతి వర్ధినా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా ఉదయం






మొక్కుబడులు, హెూమ పూజలు, బలిహర్న, గిన్నె బిక్ష, అభిషేక పూజలతో పాటు విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉదయం గ్రామాల్లో స్వామివారి గ్రామోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున శివాలయాల్లో మహా శివునికి పాలు, పెరుగు, తదితరు పంచామృతాలతో ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. భక్తులెల్లరు శివ శివ హరహర మహాదేవ అంటూ ఆ శివుని నామస్మరణ తో తరించి పోయారు. సాయంత్రం శివాలయాల వద్ద భక్తుల తాకిడి ఎక్కువైంది రాత్రి లింగోద్భవ సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ఆలయాల వద్ద భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

## ప్రార్థించే పెదవుల కన్నా..సాయం చేసే చేతులు మిన్న

**-ఆర్కాట్ కృష్ణ ప్రసాద్**




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ప్రార్థించే పెదవుల కన్నా..సాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అనాధ వృద్ధులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక భవాని నగర్ సర్కిల్ సమీపంలోని "ఆదరణ" వృద్ధాశ్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస ఆధ్వర్యంలో రెండు మాసాలకు సరిపడా బిస్కెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని వినూత్నమైన సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాథం, ఈశ్వర్‌రెడ్డి, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## కెసి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**కుప్పం, మేజర్‌న్యూస్:** గుడుపల్లి మండల పరిధిలో నెలకొన్న మళ్ళప్ప కొండ మీద జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం కె.సి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసారు. దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఎటువంటి అనారోగ్య సమస్యకు గురికాకుండా ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్యా శిబిరంలో 300 మందికి పైగా వైద్య శిబిరంలో పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు.వైద్య సిబ్బంది అనారోగ్య సమస్యలు ఉన్న భక్తులకు ఆరోగ్య సమస్యల గురించి అడిగి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.సి మల్టీ ఆసుపత్రి ఎండీ డాక్టర్ మంజునాథ్, డా.బాలాజి, డా. శిల్పా పాల్గొనడం జరిగింది.

## జిల్లా గౌడ్స్ సంఘం అన్నదానం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం పాత సూపర్ బజారు కృష్ణారెడ్డి మండపంలో ప్రతి ఏటా శివరాత్రి రోజు గౌడ్స్ సంక్షేమ సంఘం సభ్యులు అన్నదానం కార్యక్రమం ఘనంగా జరుపుతారు. గౌడ్ సంఘం సభ్యులు శివాలయంలో పూజలు చేసి తధనంతరం ఘనంగా అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు తిరుక్కాల పురుషోత్తంగౌడ్, గౌరవ సలహాదారులు ఉదయగిరి మోహన్ గౌడ్, శ్రీకాళహస్తి గౌడ్ సంఘం చైర్మన్ పర్వతాల చంద్రశేఖర్ గౌడ్, జక్కల దుర్గాప్రసాద్ గౌడ్, ఈశ్వరయ్యగౌడ్, కళాత్తురు రవి గౌడ్, అప్పలాల గణేష్ గౌడ్, పొన్నాల నరేష్ గౌడ్, యువ సాయి గౌడ్, తదితరులు అన్నదానంలో పాల్గొన్నారు.

## శివయ్య భక్తులకు ఉచితంగా బస్ సర్వీసులు




**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తికి విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రైవేటు విద్యాసంస్థలు సహకారంతో రవాణా శాఖ వారు 27 బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. అని శ్రీకాళహస్తి ఆర్టిఓ దామోదర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనం కొరకు విచ్చేయు శివయ్య భక్తులకు ఈ బస్సులు రాత్రి నుండి శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ ఆర్చి వద్ద, టూ టౌన్ పోలీస్ స్టేషన్. వి ఎం సి సర్కిల్ వద్ద నుండి భక్తులను గుడి వద్దకు చేరవేయుచున్నవి. కావున బయట ప్రదేశాల నుండి వచ్చు భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొనవలసిందిగా శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి బి దామోదర్ నాయుడు తెలియజేశారు.

## ప్రపంచంలో భారతదేశ జీవన విధానం అత్యుత్తమైనది



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భారతీయ జీవన పరివర్తనమ్- చారిటీ ఆధ్వర్యంలో శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం అశేష సంఖ్యలో విచ్చేస్తున్న భక్తులకు చారిటీ వ్యవస్థాపకులు. చైర్మన్ డాక్టర్ చంద్రప్ప. కళ్యాణి. తమ కుటుంబ సభ్యులతో కలిసి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా, సరిత. అరవింద్ విష్ణు, తరుణ్, జస్వంత్, ప్రభాకర్ నాయుడులు భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతూపూడి,చెంబేడు గ్రామలాలో బుధవారం మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా చింతపూడి గ్రామం నందు శ్రీ భవాని సమేత భవలింగేశ్వస్వామి ఆలయం నందు, చెంబెడు గ్రామం నందు శ్రీ నీలకంఠేశ్వర ఆలయం మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామి వారికీ ప్రత్యేకమైన అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.మంగళ వాయిద్యాలతో దూప దీప నైవేధ్యాలు సమర్పించి హెూమం కార్యక్రమాలు జరిపించారు. చింతపూడి గ్రామానికి చెందిన ఆలయ కార్యానిహక కార్యదర్శి సాగి జితేంద్ర నాయుడు వారి కుటుంబసభ్యులు అంతా కలిసి భక్తులకు అన్నదానం వితరణ చేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పందరి భజనలు పలువురిని ఆకట్టు కున్నాయి.ఈ కార్యక్రమంలో ఎన్. మునిరత్నం,టిజెస్ మణి నాయుడు, సిద్ధారెడ్డి గోపాల్ రెడ్డి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.





## శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** శివనామస్మరణతో నాయుడుపేట మార్మోగింది. బుధవారం మహా శివ రాత్రిని పురస్కరించుకొని పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామా ల్లోని శైవక్షేత్రాలన్ని శివనామస్మరణలతో మార్మోగాయి. బుధవారం వేకువజాము నుంచే ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. పట్టణంలోని స్వర్ణముఖి నది తీరంలో వెలసి ఉన్న శ్రీ ప్రసూనాంభ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. పరమశివునికి అభిషేకాలు, అర్చనలు, శివ పార్వతుల కల్యాణ మహెూత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదిదేవునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొనడానికి పెద్ద ఎత్తున భక్తులు ఆలయాల వద్ద బారులుతీరా రు.అనంతరం ఆలయంలో నిర్వహించిన హెూమ పూజల్లో భక్తులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గూడూరు సుధీర్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఉగ్గుమూడి భాస్కర్ రెడ్డి, బాలాజీస్వామి, అవధానం సుధీర్ పాల్గొన్నారు.



## ఉన్నది చెబితే ఉలుకెందుకు : జిల్లా టిడిపి నాయకులు

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వై కా పా పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలిపై ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వాస్తవం చెబితే ఉలికెందుకని టీడీపీ నాయకులు దొరబాబు, సురేంద్ర కుమార్ ,కటారి హేమలత, రాజేష్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గురజాల ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం రోడ్లపై గుంతలను కూడా పూడ్చ లేకుండా పోయిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేశారని, అలాగే జూన్ నాటికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక వైకాపా నాయకులు అసత్య ప్రచారాలతో ప్రజలను పక్కదారి పట్టించడం సరికాదన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదికాలంలోనే చిత్తూరు నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు అట్లూరి శ్రీనివాసులు, జనసేన నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.



## చిత్తూరు అభివృద్ధిపై దృష్టి సారించాలి

**- చిత్తూరు వైసీపీ ఇంచార్జ్ విజయానంద రెడ్డి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గం అభివృద్ధిపై ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ దృష్టి సారించాలని నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ విజయానంద రెడ్డి అన్నారు. బుధవారం చిత్తూరు నగరంలోని స్థానిక కొంగారెడ్డిపల్లిలోని జిల్లా వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయానందరెడ్డి మాట్లాడుతూ చిత్తూరు ఎమ్మెల్యే తన స్థాయిని మరచి మాట్లాడటం తగదని సూచించారు. అదృష్టం కొద్దో, ఈవియంల మాయాజాలంతోనో గెలిచిన గురజాల పాలనపై దృష్టిపెట్టాలని కోరారు. అసెంబ్లీలో ఆర్టీసీ బస్సు కొత్త సర్వీసులపై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఇప్పటి టీడీపీ హయాంలో ఉమ్మడి జిల్లా మొత్తం కలిపి 36 కొత్త బస్సు సర్వీసులు వచ్చాయని , అందులో కేవలం నాలుగు బస్సు సర్వీసులు మాత్రమే చిత్తూరు కు వచ్చిందన్నారు.కానీ తాను ఆర్టీసీ వైస్ ఛైర్మెన్‌గా ఉన్న కాల వ్యవధిలో చిత్తూరు నియోజకవర్గానికి మాత్రమే 22 కొత్త బస్సు సర్వీసులు వచ్చిందని తెలిపారు. ఎన్నికలలో తెదేపా ప్రకటించిన సూపర్ సిక్స్‌తో పాటు చిత్తూరు ఎమ్మెల్య ఇచ్చిన హామీలు ఇండస్ట్రియల్ హబ్, గ్రీన్ పార్క్, యూనివర్సిటీ వంటి వాటిని సాధించటానికి ప్రయత్నం చేయాలని ఎద్దేవా చేసారు. అసత్యపు హామీలు, ప్రలోభాలతో కాలం నెట్టుకొస్తున్న చిత్తూరు ఎమ్మెల్యేకు జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని తెలిపారు. వైసిపి కార్యకర్తలపై దాడులు, తప్పుడు కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోనని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, ఇతర వైసిపి నాయకులు కేపీ శ్రీధర్, రాసనపల్లి ప్రకాష్, గాయత్రీదేవి, జ్ఞాన జగదీష్,రజనీకాంత్, చల్లముత్తు, దేవరాజులు మేస్త్రి,అంజలీ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## వాయు లింగేశ్వర స్వామి సేవలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, డాక్టర్ శ్రీకాంత్, ఎస్సి వి దిలీప్ నాయుడుతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడుతో పాటు టిడిపి నాయకులు సత్రవాడ ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, సీనియర్ టిడిపి నాయకులు గోగినేని భాస్కర్ నాయుడు, సుబ్రహ్మణ్యం, ఇర్ల కిషోర్, మునిశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలంలో శివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శివరాత్రి పండుగను పురస్కరించుకొని పెద్దపంజాణి మండలంలోని శివాలయాలన్నీ భక్తులతో కిక్కిరిసి, ప్రత్యేక పూజలు, శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి.వివిధ ఆలయాల వద్ద విచ్చేసిన భక్తులకు పలువురు దాతలు అన్నదానం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణి చేశారు. పెద్దపంజాణి మండలం రాయలపేట పంచాయతీ చెన్నారెడ్డిపల్లి గ్రామంలోని శివాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సతీసమేతంగా పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుని కుటుంబం పరామర్శ



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఆటో కార్మికుడు పండ్లూరు పెంచలయ్య కుటుంబాన్ని ఓజిలి సిఐటియు ఆటో కార్మికులు స్టాండ్ గౌరవా ధ్యక్షులు ఎస్.కె.మహబూబ్ బాషా, కమిటీ సభ్యులు ఎస్కె. ఇస్మాయిల్, పి.శ్రీనివాసులు, ఎస్.కె జషిద్ అహ్మద్, ఎం. నాగూర్ బాబు తదితరులు కలిసి పరామర్శించారు. సిఐటియు ఆటో స్టాండ్‌లో ఆటో కార్మికుడు పండ్లూరు పెంచలయ్య అనారోగ్యం కారణంగా చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న ఓజిలి కార్మికులు ఆటో కార్మికులు పండ్లూరు పెంచలయ్య కుటుంబాన్ని పరామర్శించారు. తోటి ఆటో కార్మికులు ఒక రోజు తమవంతు సహాయంగా మృతుడి కుటుంబానికి వెంటనే రూ.4,300 పోగు చేసి అస్టాండ్ గౌరవాధ్యక్షులు, కమిటీ సభ్యులు కలసి మృతి చెందిన ఆటో డ్రైవర్ భార్య, పిల్లలకు నగదు అందజేసి మానవత్వం చాటుకు న్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఓజిలి సిఐటియు ఆటో కార్మికులు ఈ కార్యక్రమంలో ఆ స్టాండ్ గౌరవా ధ్యక్షులు ఎస్.కె.మహబూబ్ బాషా, కమిటీ సభ్యులు ఎస్కె. ఇస్మాయిల్,పి.శ్రీనివాసులు, ఎస్.కె జంషిద్ అహ్మద్,ఎం. నాగూర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఇంధనం ద్వారా దహన క్రియలు

**నగరి, మేజర్ న్యూస్:** నగరి పురపాలక సంఘం సంబంధించి నగరి ప్రజలకు శ్రీనివాస థియేటర్ దగ్గరలో ఉన్న హిందూ శ్మాశన వాటిక నందు గ్యాస్ ఇంధనం ద్వారా దహన క్రియలు, కర్మక్రియలు చేయుటకు సదుపాయములు ఏర్పాటు చేయడం జరిగినది. కేవలం రూ.4000లు పురపాలక సంఘమునకు చెల్లించి సదుపాయములను వినియోగించుకోవాల్సిందిగా కోరడమైనదని నగరి పురపాలక సంఘం వారు తెలిపారు.



## మల్లేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చంద్రగిరిలోని శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయములో బుధవారం ఉదయం 3 గం"లకు స్వామివారికిఆలయ ప్రధాన అర్చకులుశైవాగమపండితులుడాక్టర్ఆర్. శివకుమార్ శర్మ ఆధ్వర్యంలోరుద్రాభిషేకము నిర్వహించి, పట్టు వస్త్రములు కట్టి, సువాసనలుగొలుపే పుష్పాలతో సింగారించి, ధూప, దీప, నైవేద్య ,కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం రుద్ర హోమము నిర్వహించారు. సాయంత్రం 6గం"లకుస్వామి అమ్మవార్లను చంద్రగిరి పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమాలకు ఉభయ దారులుగా మహంకాళిబాల సుబ్రహ్మణ్యంఆచారివ్యవహరించిరి.అనంతరం ఆలయ అధ్యక్షులు మొక్కల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాత్రి 9 గం"లకుశతరుద్రాభిషేకము నిర్వహిస్తారని, ఆలయంలో భజనలుచేస్తున్న భజన బృందం వారికితేనీరు మరియు పండ్లు పంపిణీ జగదీష్ ప్రసాద్, ఓంకార్ భరత్ రాజ్ వారిచే మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించబడునని తెలిపారు. అనంతరం రాత్రి 12 గం"లకులింగోద్భవ అభిషేకం నిర్వహించారు.

## శివాలయాల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హర్షిత్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి, హరిషిత్‌కు బొప్పరాజుపల్లి బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం.మరియు రేఖలచేను సమీపంలోని జన్మస్థల శివాలయం, గంగిరెడ్డిపల్లి సమీపంలోని వీరబ్రహ్మేంద్ర స్వామికి రాయల్ చెరువు కట్ట కింద వెలసి ఉన్న భవాని శంకరునికి సారి సమర్పించి పట్టు వస్త్రాలు అందజేశారు. వారికి ఆలయ కమిటీ సాధారస్వాగతం పలికి స్వామివారిదర్శనం భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాణి, తాతి రెడ్డి వెంకట రెడ్డి , అనుప్పల్లి పంచాయితీ సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, అనుప్పల్లి వైఎస్ఆర్సిపి యువ నాయకులు నిరంజన్ రెడ్డి, బాబు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, వైయస్సార్ సిపి నాయకులు ఇరగం రెడ్డి, శంకర్ రెడ్డి, వెంకటేష్, మునిరత్నం, చిరంజీవి నాయుడు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం మేజర్న్యూస్:** డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రతి అమావాస్యకు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు అభిషేకం ప్రత్యేక పూజలు గురించి చెప్పే కార్యక్రమాన్ని పాలాభిషేకం నిర్వహించడం జరుగుద్దని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి మహోత్సవం

**పెద్దపంజాణి, మేజర్న్యూస్:** ప్రతి సంవత్సరం జరుగుతున్నట్లుగానే ఈ సంవత్సరం కూడా బుధవారం పెద్దపంజాణి మండలములో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. పండుగను పురస్కరించుకొని మండలంలోని కొగిలేరు సమీపంలో గల జలకంటేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపి శివకోటి నిర్వహించారు.ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. దర్శనానికి విచ్చేసిన భక్తులకు దాతలు అన్నదానం నిర్వహించి, తీర్థ ప్రసాదాలను పంపిణి చేశారు.

## శివాలయాల్లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**తడ, మేజర్న్యూస్:** మండలంలోని శైవ క్షేత్రాలు అయినటువంటి బోడి లింగాలపాడు గ్రామం వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ భువనేశ్వరి దేవి సమేత భువనేశ్వర ఆలయం, మాంబట్టు గ్రామంలో ఉన్న శ్రీ శ్రీశ్రీ గంగా అన్నపూర్ణేశ్వరి దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం మరియు వాటంబేడు గ్రామంలో ఉన్న శివాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయా ఆలయాల్లో ఉన్న శివలింగాలకు అభిషేకాలు నిర్వహించి గోపూజ, గణపతి హోమంలో నిర్వహించారు అనంతరం స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. దీంతో గ్రామాల్లో ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగు ఏర్పాటు చేశారు దీంతో భక్తులు మొదటి రోజు గ్రామాల్లో ప్రశాంతంగా స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.








## సూళ్లూరుపేటలో ఘనంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ గంగా పార్వతి సామేత త్రినేత్ర సంభూతుడైన శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహా శివరాత్రి బ్రమ్మోత్సవాలలో భాగంగా గురువారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వారికి అరుణోదయాభిషేకంను అంగరంగ వైభవముగా నిర్వహించారు, ముందుగా పాలు, నూనె, తేనే, పంచామృతంతో అలాగే పంచదార ,పలు రకాల పండ్ల రసాలతో స్వామి వారికి అభిషేకాలు చేశారు,అనంతరం ప్రత్యేక అలంకారం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయం వద్ద బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు,భక్తులకు ఆలయ చైర్మన్ ముప్పాళ్ళ శ్రీ హరి రెడ్డి, శ్రీ చెంగాళ్ళమ్మ ఆలయ మాజీ చైర్మెన్ ముప్పాళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి, భక్తులకు మజ్జిగ కార్యక్రమం చేపట్టారు. అరుణోదయాభిషేకం వేడుకల్లో ఉత్సవ కమిటీ చైర్మెన్ ముప్పాళ్ల శ్రీహరి రెడ్డి దంపతులతో పాటు, కమిటీ సభ్యులు తాడిపర్తి ఆదినారాయణ రెడ్డి, నలజాం రాము,మాటిరెడ్డి సాయి కిరణ్,చెన్నం శ్రీనివాసులు,పట్టుపల్లి రాజశేఖర్, మాముదూరు శాంతి ,సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ,మాముదూరు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## శివనామ స్మరణలతో మార్మోగిన శివాలయాలు

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని శివాలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. మండలంలోని డిఆర్ఎన్ కండ్రిగ గ్రామ సమీపం అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండమల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఎకువ జామున ధ్వజారోహణముతో కార్యక్రమం మొదలైంది. అర్చనలు, పూజలతో భక్తులు ఉదయం నుండి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వెదురుకుప్పం పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. కోలాట, భజన బృందాలతో భక్తులను అలరింప చేశారు. అదేవిధంగా చవట గుంట గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ఆవుదేవర నందీశ్వరాలయంలో శివరాత్రి పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ముతాలంలోని మరకతవల్లి సమేత స్వయంభు సిద్దేశ్వరాలయం, తిరుమలయ్య పల్లి లోని బండెమ్మ కొమరెద్దయ్య సమేత ఆవుదేవర నందీశ్వరాలయం, కమ్మ కండ్రిగ లోని శ్రీశ్రీశ్రీ స్వయంభు, సిద్దేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడాయి. ప్రతి గ్రామంలోని శివాలయాల్లో భక్తులు పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. సి ఆర్ కండ్రిక లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. దేవర ఎద్దు ఊరేగింపుతో రాగాహారతులు ఇచ్చి దీవెనలను పొందారు. రాత్రులందు వీధి నాటకాలు, భజన కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులు జాగారం చేశారు.



## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**చౌడేపల్లి రూరల్ మేజర్న్యూస్:** మండలంలోని శివాలయాలన్ని భక్తులతో కిటకిట లాడాయి మండలంలోని మృత్యుంజయశ్వర స్వామి ఆలయం చిన్న కొండా మరి కాశీ విశ్వే శ్వర స్వామి ఆలయం లద్దిగం నీలకంఠేశ్వర స్వామి ఆలయం పుదిపట్ల పంచలింగేశ్వర స్వామి ఆలయం వైష్ణవి దేవి అర్ధనారీశ్వరి అలంకారం తదితర గ్రామాల్లోని శివాలయాలన్నీ మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తులతో నిండిపోయాయి. ఈ సందర్భంగా ఆలయాలు వివిధ పుష్పాల అలం కరణలతో కన్నుల విందు చేశాయి రాత్రి సమయంలో పలు రకాల జాముల అర్చనలతో అభిషేకాలతో ఆయా ప్రాంతాలన్నీ శివనా మస్మరణతో దద్దరిల్లాయి.

**చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు :** మండలంలోని ఏ కొత్తకోటలో గల చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ నిర్మాణ దాత పురాతన ఆలయాల పునర్నిర్మాణ కర్త ఎస్.కె వెంకటరమణారెడ్డి ఆయన సతీమణి రతీ దేవి రమణారెడ్డిల ఆధ్వర్యంలో ఆలయంలో విశేష పూజలు హోమాలు నిర్వహించారు ముఖ్యంగా ఆలయం ముందు నిర్వహించిన శివకోటి భక్తులను అలరించింది. ఈ సందర్భంగా భక్తులందరూ తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.






## విద్యుత్ సంస్థలో ప్రమాదం బారిన పడితే.. వైద్యం చేయించుకోలేని పరిస్థితి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్న్యూస్:** విద్యుత్ సంస్థలో పనిచేసే కాంట్రాక్ట్/ఔట్సోర్సింగ్ ఉద్యోగులు దురదృష్టవశాత్తు ప్రమాదభారిన పడితే,ఆ కాలిన గాయాలతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేని దీనస్థితిలో ఉన్నారని,వీరి బతుకులు ఇంతేనా?ఇక మారవా అని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపిఇసి ఇఎ-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని అరగొండ సెక్షన్ 33/11 కెవి సబ్ స్టేషన్ లో కె.మురళి అనే కాంట్రాక్ట్ ఉద్యోగి విధుల్లో ఉండగా అగ్నిప్రమాదం జరగడం బాధాకరమన్నారు. సంస్థలో మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న విద్యుత్ కార్మికులు విధి నిర్వహణలో మరమ్మతుల పనుల్లో భాగంగా ప్రమాదం బారిన పడితే.. కేవలం ఇన్సూరెన్స్ మాత్రమే ఉండడం, అది కూడా చనిపోయినా, లేకపోతే పూర్తి అంగవైకల్యం కలిగితే అప్పుడు వారి కుటుంబాలకు ఆ ఇన్సూరెన్స్ చెందుతుందని వాపోయారు.ప్రమాదం వారిని పడినప్పుడు కార్మికుడిని తక్షణమే మెరుగైన వైద్యం కోసం మంచి ఆసుపత్రిలో చేర్చాలని అధికారులను కోరారు.అధికారులేమో కాంట్రాక్టర్ ద్వారా కార్మికులకు ఇన్సూరెన్స్ ను చెల్లించమని చెప్పడం బాధాకరమన్నారు. మెరుగైన వైద్యం అందించాలంటే కార్మిక చట్టాలలో ఈఎస్ఐ ఆసుపత్రిలో మాత్రమే చూపించుకోవాలని చెప్పడం సబబు కాదన్నారు. కార్మికులకు రేషన్ కార్డు ఉండదు. తమకు ఎలాంటి హెల్త్ కార్డులు లేకపోవడం కడుసోచనీయమన్నారు. కాలిన గాయాలతో సంస్థలో ఉద్యోగాలు చేయలేక,ఇటు కుటుంబాన్ని పోషించలేని దైన్య స్థితిలో ఉద్యోగులు ఉండటం దౌర్భాగ్యం అన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికులకు, వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రులకు, భార్యాబిడ్డలకు సరైన హెల్త్ కార్డును యాజమాన్యం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన శైవ క్షేత్రాలు







**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం నెల్లూరులోని పలు శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారు మ్రోగాయి. భక్తులు భారీగా తరలి వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. స్థానిక మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానం నందు బుధ వారం తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామి అభిషేక కార్యక్రమంలో పాల్గొని స్వామిని దర్శించి తరించారు. ఉదయం నుండి భక్తులు స్వామి దర్శనానికి బారులు తీరారు. రాత్రి వరకు భక్తులు విశేషంగా స్వామి వారిని దర్శించారు. ఉదయం స్వామి వారికి గిన్నె భిక్ష కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 10 గంటలకు లింగోద్భ వాభిషేకం, ఒంటి గంటకు వెండి నంది వాహ నంపై కొలువుదీరిన ఆదిదంపతులు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవస్థాన సిబ్బంది నిరంతరం భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొన్నారు. నెల్లూరు చెరువు గణేష్ ఘాట్ వద్ద ఉన్న శ్రీ స్వర్ణలింగేశ్వర స్వామి ఆలయం నందు బుదవారం ఉదయం నుండి స్వామి వారికి అభిషేకాలు భక్తులు స్వహస్తాలతో చేసి అనంతరం భక్తులు స్వామికి పూజలు చేశారు. ఆలయం వారు భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భారీగా తరలి వచ్చి భక్తులు అన్నదాన కార్యక్రమంలో బుజించారు. సాయంత్రం విశేష ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు అనంతరం రాత్రి లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. నెల్లూరు మూలాపేటలోని శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవస్థానం నందు శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులు బుదవారం ఉదయం నుంచి స్వామి వారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని స్వామి దర్శించి తరించారు. నెల్లూరు, దర్గామిట్ట లో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలోని శ్రీ సుందరేశ్వర స్వామి వారిని శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ఉదయం నుండి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ఐదు గంటలకు విఘ్నేశ్వర పూజ, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 8గంటలకు రుద్ర హెూమం, పది గంటలకు గిన్నె భిక్ష, సాయంత్రం ఆరు గంటలకు వేధపరాయణం, నాదస్వర కచ్చేరి ఏడు గంటలకు శ్రీ మీనాక్షీ సమేత శ్రీ సుందరేశ్వర స్వామి కళ్యాణం, తొమ్మిది గంటలకు గజ వాహన సేవ నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. నెల్లూరు సిఏఎం పాఠశాల సమీపం లోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం లో తెల్లవారు నుండి స్వామికి అభిషేకములు నిర్వహించారు. భక్తులు ఆలయానికి భారీగా తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు.

# భక్తులతో పోటెత్తిన శివాలయాలు



- పొదలకూరు శివాలయంలో మారుమోగిన శివనామస్మరణ
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రత్యేక పూజలు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఊరు.. వాడ.. శైవక్షేత్రమైంది.. ప్రతిగొంతూ శివనామం జపించింది.. ప్రతిపాదం హరుడి ఆలయం వైపు కదిలింది.. హరహర శంకర శంభో అంటూ శైవక్షేత్రాలు మారుమోగాయి. పొదలకూరు మండలంలోని శైవక్షేత్రాలన్నీ భక్తజనసంద్రమయ్యాయి. మహా శివరాత్రి సందర్భంగా సర్వేశ్వరుడిని దర్శించుకుని భక్తులు పరవశించిపోయారు. అభిషేకాలు చేశారు. చల్లంగా చూడమని వేడుకున్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రతి ఆలయం శివనామస్మరణతో మారుమోగింది. మహాశివరాత్రి పర్వదినాన భోలాశంకరుడుని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పొదలకూరు లోని చోళుల కాలం నాటి శ్రీ కామాక్షి తాయి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమిరెడ్డికి సంప్రదాయ స్వాగతం పలికి ఆలయ మర్యాదల ప్రకారం అర్చకులు సత్కరించారు. మహాశివరాత్రి సందర్భంగా పరమేశ్వరుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, శ్రీ కామాక్షి తాయి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. పట్టణంలోని చోళుల కాలంనాటి పురాతన శివాలయంతోపాటు, దేగపూడి, చెన్నారెడ్డిపల్లి, విరువూరు, బిరుదవోలు, అయ్యగారిపాలెం, మొగళ్ళూరు శైవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. శుక్రవారం రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. శివాలయం వీధి మొత్తం భక్తులతో నిండి పోయింది. రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయం దేదీప్యమానంగా ప్రకాశించింది. ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్ఐ షేక్ హనీఫ్ తమ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మండలంలోని శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు, టిడిపి నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, మద్దిరిళ్ళ నరసింహులు, బోగోలు భాస్కర్ రెడ్డి, దేవినేని శరత్, బక్కయ్య నాయుడు, మల్లినేని వెంకటేష్, నెట్టెం పెంచలయ్య, పులిపాటి. వెంకటరత్నం నాయుడు, అమర్తలూరు చెంచయ్య, పొట్టి సుధాకర్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు నాయుడు, నారప్ప నాయుడు భాస్కర్ గౌడ్, రావూరి. సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

## నాగలింగేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**బోగోలు, మేజర్‌న్యూస్ :** మహా శివరాత్రి సందర్భంగా బోగోలు మండలం నాగులవరం గ్రామంలో వెలసిన శ్రీ గంగాపార్వతి సమేత నాగలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు గ్రామస్తులు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. స్వామివారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, కావలి నియోజకవర్గంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది రాకుండా కాపు కాస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకపాటి వెంకటేశ్వర్లు, సతీష్ నాయుడు, మధు బాబు నాయుడు, వేణు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోటీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటితీర్థం గ్రామంలోని శ్రీ కామాక్షి దేవి సమేత కోటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన కిమ్స్ హాస్పిటల్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు గిరినాయుడు, తాళ్లూరు శివమాల, సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.